# నా భోజన హోటలు

అమ్ములక్ష్మీనారాయణ

ప్రపంచములో ప్రతివస్తువునూ చేసే అవలోకనను బట్టే దాని మంచి - చెడులు కన్పడుతూ వుంటాయని పెద్దల అభిప్రాయం. అంటే చెడ్డవారికి చెడగానూ, మంచివారికి మంచిగానూ కనపడునని కూడా మరొక సదభిప్రాయం. ధర్మరాజుకు ప్రజలంతా మంచివారుగానే కన్పడారట. ఇక దుర్యోధనుడికి సరేసరి. అంతా ధూర్తులులాగానే కనిపించారట. భోజనహోటలూ అనటంతోనే ప్రతివారూ దాని అశుభ్రతనూ, అసహ్యమైన వంటలనూ, వారి దురాచరణలనూ ఆలోచిస్తూ, అయ్యో! పాపం హోటలు భోజనమా! అంటారు. అంతేగానీ దానిలో మంచి ఎంతవరకూ ఉన్నదో ఆలోచించరు.


వారాలోచించకపోతే ఎవరైనా చెప్తే నయినా వినాలిగా! నేను ఆలోచించి చెప్తున్నాను వినండి. నా భోజనహోటల్లో దాదాపు చాలామంది భోజనం చేస్తున్నారు. అంతా విసుక్కొంటూ తింటే అదేమయినా వంటపడుతుందా! ఒకాయన అమాంతం విస్తరి సర్వర్ మొఖాన విసిరికొట్టాడు. ఎందుకయ్యా అంటే, భోజనంలో ఒక పెద్ద వెంట్రుక కన్పించిందట. అది చిన్నదైనా ఫర్వాలేదట! దొంగతనమంటే పెద్దదయినా చిన్నదయినా ఒకటే! వెంట్రుకలు పెరగడం కొరకు మందులు రాసుకొని, మంగలి ఎక్కడ వెంట్రుకలు మొదలంటా కత్తిరిస్తాడోనని తహతహలాడుతూ—మిషన్తో వద్దు, కత్తెరతో క్షౌరము చెయ్యమని ప్రజలొకప్రక్క మొర పెడూంటే, వెంట్రుకల విలువలు ఆయనకేమి తెలుస్తుంది? 'ఏనుగ చచ్చినా బ్రతికినా వెయ్యి రూపాయ' లన్నట్లు, వెంట్రుక వున్నా, వూడినా చాలా విలువకలది. వెంట్రుకలు ఎలాంటి ఎరువను కున్నారు? సరే యిక వెంట్రుకలను గురించి చెప్పుకొంటూపోతే చాలావుంది.

వెంట్రుక మాత్రానికే ఇంత రభసా? హోటలు వారెన్ని మంచిపనులు చేస్తున్నారో చూడండి.

భోజనం చాలా ఆలశ్యంగా వడ్డిస్తారని ఒకాయన అంటాడు. పూర్వము చిన్నచిన్న క్లాసులనుండీ మనము చదువుతూ వచ్చాము. భోజనమును బాగా నమిలి మింగవలయును. భోజనము లాలాజలముతో బాగుగా కలిసిన గానీ జీర్ణకోశములో త్వరగా జీర్ణముకాదని. బాగా పరిగెత్తి అలసిన వ్యక్తి రెండు మూడు చెంబుల నీళ్ళు ఒకేసారి త్రాగితే ఏమవుతుంది? అదేగతి పడుతుంది. ఆకలెక్కువయి కంగారుకంగారుగా ముద్దలమీద ముద్దలు మింగేవాడికి కూడా. అంతే మనకు చాలాచాలా క్రొత్తవిషయాలు గుర్తొస్తాంటయ్ భోజనం చేసేటప్పుడు. ఈ అన్ని కారణాలవల్లా భోజనం చాలా నెమ్మదిగా, తీరికగా, జాగ్రత్తగా వడ్డిస్తారు. అంతేగానీ త్వరగా వడ్డించలేక ఏమీ కాదు తెలుసా!

మరొకాయన అన్నంమీద సున్నపు తేట చల్లారని ఫిర్యాదు చేశాడు. ఇంకా ఏదేదో అంటారు. ఎన్నని సహించేది. నిజంగా మంచికి చెప్పినా వినకపోతే ఎలాగ చెప్పండి. ఆ ఫిర్యాదు చేసిన పెద్దమనిషి ఎవరంటారా! రోజుకు దాదాపు ఆయన తినే కిళ్లీల మొత్తంలో సున్నం కలిపితే ఏపాటుంటుంది. ఇంత సున్నం తినగాలేనిది, కొంచెం తేట చల్లిన అన్నం తింటే ఏం? సున్నంలో 'కాల్షియం' ఉంటుంది. అదే మన ఎముకలను బలపర్చటానికి అవసరమయ్యేది. అసలు దానివల్లే మన బొమికలన్నీ తయారు చేయబడ్డాయి. వాటికి బలము చేకూర్చటానికీ, మనకు పైగా డబ్బు ఖర్చుపెట్టి సున్నంకొని మనకందజేస్తున్నారు. కిళ్లీలు అలవాటులేని వారికి చాలా లాభదాయకమైన పద్ధతి యిది.

భోజనమంతా మట్టిగడ్డల మయమని మరో మహానుభావుడు పేరు పెడాడు. దాని విషయం కూడా వివరిస్తాను వినండి. మీరు చాలామంది స్త్రీలను చూస్తూనే వుంటారు. ఎసరులోనికి బియ్యమేరుతూ, అమాంతం మట్టిగడ్డలను, నోటో వేసుకొని చప్పరించటం. మీరు చూడకపోతే చూడండి. ఆమట్టిగడ్డలు వారికి చాలా యిష్టమట. అందుకే కొంత మంది వాటికి అలవాటు పడి అవి దొరక్క



శ్రీ నారాయణ నాట్యమండలి (కలకత్తా) వారు యిటీవల ప్రదర్శించిన 'కమల' సాంఘికనాటకంలో శ్రీవాజపేయులశంకరం, పి. ఎస్. రామారావ్, శ్రీమతి సరోజిని, మెట్టా సత్యనారాయణ మున్నగువారు.

# ★ నా భోజన హోటలు ★

బాధపడుతూ వుంటే వారిని ఆబాధానిముక్తుల్ని చెయ్యటంకోరకు ఈ మట్టిగడ్డలను భోజనంలో అందించటం.

అయ్యో! ఇంతవరకూ బాగానే వున్నది గానీ మరి వడ్లగింజల విషయం చెప్పరేమిటంటారు. త్వరపడకండి వినండి చెప్తాను. దీనికంతా విజ్ఞానశాస్త్రం ఒకటి వున్నది. ఇప్పుడు ప్రభుత్వం వారు అందర్నీ దంపుడు బియ్యం తినమని సలహా యిస్తున్నారెందుకో తెలుసా? దంపుడుబియ్యపు గింజలపై ఒక సన్నని తవుడు అనే పొరవుంటుంది. దీనిలో విటమిన్ 'బి' అనే ఆరోగ్యానికి అవసరమయిన పదార్థం ఉన్నది. ఆపార మరబియ్యములో వుండదు. అందుచేత మరబియ్యముతోపాటు వడ్లగింజలుకూడా కొన్ని కలుపుటవలన మనకు దంపుడుబియ్యపు భోజనము చేసినట్లే అవుతుంది. ఎందుకంటే అందర్కీ సరిపోను దంపుడుబియ్యం ఆరోగ్యశాఖవారైనా సర


Grams: AndhraPatrika
Phone: No. 2544&21747

**The Andhra Patrika**

7, Thambu Chetty Street
Post Box No. 212.

ILLUSTRATED WEEKLY

**(Proprs: Nageswara Rao Estates Private Ltd.)**

**Madras 1.**

## Advertisement Rates

**Effective from 1-4-1959**

CASUAL

| | | | |
|---|---|---|---|
| Back Cover Page | 2 Colours | Rs. 300/- | Per Insertion |
| Back Cover Page | 1 Colour | „ 250/- „ | „ |
| 2nd Wrapper | 1 Colour | „ 225/- „ | „ |
| 3rd Wrapper | 1 Colour | „ 225/- „ | „ |
| Inside Page | | Rs. 10/- | Per col. inch |

CONTRACT

**Rs. 7-50 (Inside page) per col. inch for 101" or more to be consumed within a Year.**

**Back cover: 6 insertions- 2 colours**
**Rs. 275/-per insertion**

**Back cover: 6 insertions- 1 colour**
**Rs. 225/-per insertion**

**II and III wrapper: 6 insertions - 1 colour only**
**Rs. 200/-per insertion**

**Minimum 2 inches Single column**

***30% extra per Colour for inside advertisements***

**Mechanical Details**

| | |
|---|---|
| Length of the col. | 9" |
| Width of col. | 2-1/4" |

**Mats accepted—3 cols. to a page - Screen 75**




అనారోగ్యకారణంగా తాత్కాలికంగా పదవినుండి తొలగిన విదేశాంగ మంత్రి జాన్‌ఫాస్టర్ డలెస్.

ఫరా చేయలేరురా? తలలూపుతున్నారు నచ్చటంలేదూ!

మరి పుల్లటి పెరుగంటారా! బజారులో సారా పులవలేదని పెరుగు పెట్టే వారెంత మంది? దానిలో ఎంతరుచి వున్నదో ఆ రుచిని రాబట్టటం కోరకే పెరుగును బాగా పులవబెట్టటం ఈ మద్య నిషేధం రోజుల్లో ఆ పుల్లటి పెరుగునే సారాగా అనుభూతి పొందుతూ ముచ్చటపడే వారెంతమందీ? వారికోరకే ఈ కష్టమంతా!

ఇంకోకరు విసుర్కొస్తారూ: ప్రొద్దుటి పప్పు, మధ్యాహ్నం పప్పుచారు ఆ మిగిలిన పప్పుచారు మఱునాడు ఇడ్లీలోనికి సాంబారూ! అన్నీ చలివి అంటూ సాధింపులు. పంచవర్ష ప్రణాళికల సారాంశం, ధ్యేయం ఏమిటో ఎవరికైనా తెలుసా, పోగుపు. ప్రతివారూ యిలా మిగిలిన పప్పంతా పారవేస్తే, యిలాగే గ్రామాలూ, తాలూకాలూ, జిల్లాలూ, రాష్ట్రాలూ యింకా అఖిలదేశం బజార్లంతా పప్పే. ఇక కొంతకాలానికి పప్పుకు కరువువచ్చి విదేశీ మారకం దెబ్బతిని యింకా యింకా ఎన్నో జరుగుతవి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే యిలా తయారుచెయ్యటం.

ముక్కు పుటుకులని ముక్కోడు మరోకాయన. చీమలని చీదరించుకొన్నాడు మరోకాయన. మనమంతా మానవ మాత్రులమే. అంత చిన్న చిన్న జీవులను ఏరటం ఎంత కష్టం! ఆ లెక్కకొస్తే పురుగులను తినే

# పాపం! కృష్ణమూర్తి!

'హృషీకేశం'

ఏ నెలకా నెల...తన కొచ్చే జీతపు రాళ్లలో కొద్దో గొప్పో మిగులుద్దా మనుకుంటూన్న కృష్ణమూర్తి, ఆ నెల ఒకటో తారీఖు జీతం పుచ్చుకోగానే ... ఏమైనాసరే, ఆ నెల తప్పకుండా ఒక్క అయిదు రూపాయలన్నా మిగిల్చి తీరాల్సిందే అనుకున్నాడు ...!...సమిష్టిగా వుంటూన్న అతని కుటుంబంలో ... అన్నగారి తాలూకు చిన్న కుటుంబం ... అతను, తల్లి, తమ్ముడు ... నూతనంగా వచ్చిన అతని అర్ధాంగి ... మెంబరు!...అర్ధాంగి ఇంకా కాపురానికి రానేలేదు! ... ఇహ తన కొక్కడికీ ఓ యాభైరూపాయలు ఇంట్లో యిచ్చి...తన వంతుకు వచ్చే పాతిక రూపాయల్లో ... ఓ అయిదు రూపాయలు మిగల్చుకో లేకపోతే...అందులో యిప్పుడే మిగల్చుకో లేకపోతే....ఇహ ముందు ముందు... వేరింట కాపురం పెట్టే.. సంతానం పెరిగితే...మిగుల్చుకునేది మాత్రం ఏముంది?...అని అతనిబాధ!... కాని ఆ మిగుల్చుకోడమే అతనికి చేతగాకుండావుంది. అతను...సినిమాలు...కాఫీ హోటళ్ళు మానుకుని...ఎంతో పొదుపుగా ఖర్చు చేద్దామనుకున్నా...అతనికి తెలియకుండానే అనుకోని ఖర్చులో...పాతిక రూపాయలు హారించుకొని పోతున్నై!... అందుకే ఆ నెల మరీ అంత గట్టిగా అనుకున్నాడు కృష్ణమూర్తి...!......

...ఆ విధంగా నిశ్చయించుకున్న కృష్ణమూర్తి...ఆఫీసునుండి రెండుమైళ్ళ కోడంబడి నడచివచ్చి...చొక్కా విప్పి దండెనకు తగిలించబోయాడు. ప్రొద్దున పది గంటలనుంచి చెమటకు తడిసి ముద్దైన ఆ చొక్కా అతని శరీరాన్నివిడిచి రాదల్చుకోలేదు! తత్కారణంగా...అతడు బలవంతంగా తీసిన ఫలితంగా...వీపున రెండంగుళాలమేర పర్రుమనచిరిగిపూరుకుంది!...

...ఇది అతని నిశ్చయానికి ఆదిలోనే ఎదురైన మొదటిదెబ్బ!...అతనికున్నది నాలుగు చొక్కాలవుతే...రెండు యింట్లో ... రెండు చాకలింటా! ప్రస్తుతం అతని ఒంటి మీదున్నది రెండోచొక్కా! "రేపేం తొడుక్కుంటావ్...కృష్ణమూర్తీ?..." అని ఆ చిరిగినచొక్కా అతనిని ప్రశ్నిస్తున్నట్టుగా తోచింది అతనికి. కాని తిరిగి ఆ విడిచినచొక్కానే వేసుకుందామా అనుకున్నాడు!...దాని దుర్గంధం భరించేదలా?...పోనీ చినిగింది కుట్టించి వేసుకుందామా అంటే అది అతనికి చేతగానిపని!...

...అందుకనే వెంటనే బట్టలషాపుకెళ్ళి గుడ్డకొని ఐదురూపాయ లొదలించుకొని ఇల్లు చేరాడు!...

...ఆ మర్నాడు దర్జాగా కొత్తచొక్కా వేసుకొని మేలురకం పంచెకట్టి ఆఫీసుకు వెళ్ళిన కృష్ణమూర్తిని చూచి తోటి గుమాస్తాలంతా 'ఏంకృష్ణా!... ఏంగిరాకీ? ... అంతా మాకేనా...మాకుగూడా వుందా?" అంటూ నోరు చప్పరించారు. అంతటితో పూరుకున్నా బాగుండేది. కాని వారలా చేయలేదు. చేయదల్చుకోలేదుకూడాను. మధ్యాహ్నం లంచ్‌టైంలో "నాచొక్కా చినిగిపోతే కుట్టిచ్చుకున్నానర్రా! అని గోలపెడుతున్నా వినిపించుకోకుండా బలవంతాన హోటల్కు లాక్కెళ్ళి రెండురూపాయలొదిల్చి మెల్లగా ఒక్కొక్కరే బయటకొచ్చేశారు...!

పదిహేనోతారీఖు లెక్క చూచుకున్న కృష్ణమూర్తికి తను పొదుపు చేయటంలో ఫరవాలేదు అన్న ధైర్యం కల్గింది! అవును మరి...పదిహేన్రోజులకు అయినఖర్చు పది రూపాయలేగా!...

...పదహారవతారీఖు...పన్నెండు గంటలకు ఆఫీసులో కృష్ణమూర్తిదగ్గరకు...ఎవరో ఒకాయన రశీదుపుస్తకాలు, ప్రామిస్యవన్ నోటీసులుపట్టుకొని చక్కా వచ్చాడు!... ఎవరా అని ఆరాతీయగా కృష్ణమూర్తికి తెలిసినవిషయం అతగాడు వృత్తిపన్ను సంబంధీకుడని!...రెండేళ్లనుంచి బకాయిపడకను "అంతపెబ్బ ఒక్కసారిగా యిచ్చుకోలేను" అని నసిగినా ప్రామిస్యవన్ నోటీసు చూచిన తరువాత నాలుగు రూపాయలు చెల్లించి రశీదులందుకున్నాడు కృష్ణమూర్తి! ...తప్పదు మరి!...

నెలలో యింకా పదునాలుగు రోజులు గడవాలి!... ఓ ఆరు వాటికి కేటాయించి మిగిలిన అయిదు పెట్టెఅడుగున భద్రంగా దాచివుంచాడు!...

కాని విచిత్రమేమిటంటే ముప్పయ్యో తారీఖు వచ్చినా అవి అలాగే వుండగలిగై!.. కాని ఆనాటి మధ్యాహ్నం తన అత్తయ్యార్నుంచి వచ్చిన ఉత్తరం చూచేసరికి కృష్ణమూర్తి కూర్చున్న కుర్చీలోనే వెనక్కు చేరగిలపడిపోయాడు!...ఏదో నోములు తీయస్తున్నారట...అర్జంటుగా రమ్మని కబురు!...పోకపోతే అర్ధాంగి మనసు నొప్పించినట్లవుతుందేమో!—మరి పోతే పదిరూపాయలేనా ఖర్చుకింద కావాల్సిందే!...అందుకేగుమాస్తాలకు జీవితంలో.. నిశ్చయాలు, ఆశలు...ఆదర్శాలు వుండకూడదటూంటారు అనుకున్నాడు కృష్ణమూర్తి!... ఆనాటిసాయంత్రం...రెండు రోజులు సెలవు పెట్టి...ఆ సెలవుతో బాటు...తోటి గుమాస్తాదగ్గిర ఓ అయిదు చేబదులు పుచ్చుకొని... మొత్తం పది రూపాయల్తో అత్తారూరెళ్ళాడు...పాపం...కృష్ణమూర్తి!... ★

---

వారెంతమంది లేరు? చీమలనుతింటే కళ్లు పెద్దవుతాయనీ, చలువయనీ, చెప్పేవారెంతమంది? ఇలాగే యింకా ఎన్నో, ఎన్నో!

ఇదంతా చదివి నేనేదో హోటలు ప్రొప్రయిటర్ను అని మాత్రం తప్పదోవను పడవద్దు. నేను వారి శ్రేయోభిలాషిని మాత్రమే. ఎందుకంటే వారు మనకు తిండి పెడుతున్నారు. అన్నపూర్ణ లాంటివారి 'నా భోజన హోటలు'ని ఎందుకన్నానంటే ఆ భోజన హోటల్లో నేను భోజనం చేస్తున్నాను గనుక. ★


**అసాధారణ చికిత్స**

ఆశలు వదలుకొన్న కుష్ఠ రోగులకు మా వారాల అసాధారణచికిత్స ఆశలు రేకెత్తించును. మొండి చర్మ వ్యాధులకు కూడా చికిత్స చేయబడును.

వెంటనే సంప్రతించండి:

**అశోక్ స్కిన్ క్లినిక్**

1/200, టంకసాల వీధి,

(రాముని గుడిదగ్గర) మద్రాసు-1.

శని, ఆదివారాలలో మాత్రం పనిచేయును